# ఒడిశా నైనీ నుంచి తమిళనాడు జెన్‌కోకు 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా

## సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌తో తమిళనాడు జెన్ ఎండీ ఎం.గోవిందరావు చర్చలు



**మంచిర్యాల ,3,అక్టోబర్ (ప్రజాజ్యోతి )బీ**

సింగరేణి సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒడిశా లోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి తమిళనాడు పవర్ జనరేషన్ కార్పోరేషన్కు బొగ్గును సరఫరా చేసేందుకు సర్వం సిద్ధమైంది. ఈ బ్లాక్ నుంచి ఏటా 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు తమిళనాడు జెన్ కో తో సింగరేణి సంస్థ మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం చేసుకోనుంది. ఈ మేరకు హైదరాబాద్ సింగరేణి భవన్ లో తమిళనాడు పవర్ జనరేషన్ కార్పోరేషన్ ఎండీ ఎం.గోవిందరావు శుక్రవారం సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ను కలిసి చర్చలు జరిపారు. తమిళనాడులోని తుత్తుకూడి జిల్లా ఉడింగిడిలో ఉన్న 1200 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ కోసం ప్రతీ ఏడాది 2.88 మిలియన్ టన్నుల జీ-11 బొగ్గు అవసరముందని తమిళనాడు జెన్ కో ఎండీ ఎం.గోవిందరావు తెలిపారు . సింగరేణి నుంచి ఈ బొగ్గును సరఫరా చేయాల్సిందిగా కోరారు. దీనిపై సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ స్పందిస్తూ, ఒడిశా లోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తి ప్రారంభమైన నేపథ్యంలో రైలు, జల మార్గంలో సరఫరా చేసేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు చేయాల్సిందిగా నైనీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే సమయంలో తమిళనాడు జెన్ కో తో మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాల్సిందిగా బొగ్గు రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. సింగరేణితో తమిళనాడు జెన్ కోకు ఉన్న దీర్ఘ కాలిక బంధాన్ని మరింత బలపరిచేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్, తమిళనాడు జెన్ కో ఎండీ ఎం.గోవిందరావు అభిప్రాయపడ్డారు . ఇప్పటికే సింగరేణి ద్వారా తమిళనాడు లోని నార్త్ చెన్నై విద్యుత్ ప్లాంట్కు ప్రతీ ఏడాది 1.75 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా జరుగుతోంది. తాజాగా ఒడిశాలోని నైనీ ప్రాజెక్టు నుంచి ఏడాదికి 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు అంగీకారం కుదిరింది. ఈ నేపథ్యంలో నైనీ బొగ్గు కు మొదటి వినియోగదారుగా తమిళనాడు నిలవనుండటం విశేషం. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూవ్మెంట్) బి.వెంకన్న, జీఎం( కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శనివారం 4 అక్టోబర్ 2025 పేజీలు : 10


# టీఎన్జీవోస్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా దసరా ఉత్సవాలు

**మంచిర్యాల ,3,అక్టోబర్ (ప్రజాజ్యోతి )**



మంచిర్యాల కలెక్టరేట్ రోడ్ లోని టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ కాలనీలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు గురువారం రాత్రి వరకు ఘనంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గడియారం శ్రీహరి, కార్యనిర్వాహక అధ్యక్షుడు గుండేటి యోగేశ్వర్, రాష్ట్ర కార్యదర్శి, పొన్న మల్లయ్య, కస్తూరి నాగేశ్వర్,నాగుల గోపాల్ లేదన్న శ్రావణి-సునీల్ దంపతులు జమ్మి చెట్టుకు మంత్రోచ్చారణల మధ్యన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పరస్పరం జమ్మి ఆకును పంచుకుంటూ ఆనందోత్సాహాల మధ్యన పరస్పరం దసరా శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ అలాయి బలాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు, మహిళలు తిరుపతి రెడ్డి, రాజమౌళి,ఊషన్న,కృష్ణ గోపాల్, సునీత,అరుణ,స్వప్న,ఆండాలమ్మ, పుష్ప , పూజారి సాయి మృదుల్ ,మహిళలు , కాలనీవాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఇటీవల ఎంబిబిఎస్ లో.గోల్డ్ మెడల్ సాధించిన గడియారం అక్షయ తండ్రి శ్రీహర్ లను కమిటీ అధ్యక్షులు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసే అభినందించారు.

# బీసీ లకు 42 శాతం రిజర్వేషన్‌తోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

## రఘునాథ్ వెరబెల్లి , బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు

**మంచిర్యాల ,3, అక్టోబరు,(ప్రజాజ్యోతి):**

బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ తోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి డిమండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో శుక్రవారం బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షతన జిల్లా నాయకులు, మండల అధ్యక్షులతో ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రభారి ఎడ్ల అశోక్ రెడ్డి లు పాల్గొన్నారు .అనంతరం పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు .ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు తీసుకవచ్చిన 42 శాతం రిజర్వేషన్లు ను బీజేపీ పార్టీ స్వాగతిస్తుందని కానీ, కాంగ్రెస్ పార్టీ దగ్గరి వ్యక్తులు కోర్ట్ లో కేసులు వేసి ఎన్నికలు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్ తోనే ఎన్నికలు నిర్వహించే లాగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో అనేక హామీలు



ఇచ్చి ఇప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, రైతులకు పూర్తిగా రుణ మాఫీ చేయకుండా, రైతు భరోసా అందించకుండా, యూరియాను సకాలంలో అందించకుండా రైతులను మోసం చేసిందన్నారు. పెన్షన్ల పెంపు, మహిళలకు నెలకు 2500, కల్యాణలక్ష్మి కింద తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, నిరుద్యోగులకు నెలకు 4వేల రూపాయల నిరుద్యోగ భృతి వంటి అనేక హామీలు ఇచ్చి పేద ప్రజలకు మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. అదే విధంగా గత బిఆరేస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసి గ్రామాల అభివృద్ధి చేయకుండా వదిలేశారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఆ పార్టీకి లేదని అన్నారు. మరొక వైపు నరేంద్ర మోదీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని అన్ని స్థానాల్లో బీజేపీ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు బీజేపీ పార్టీకి ఓటు వేసేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు ప్రకటించిన విధంగానే ఎన్నికల నిర్వహించాలన్నారు .ఈ కార్యక్రమంలో కొయ్యల ఎమాజీ, గాజుల ముఖేష్ గౌడ్, ముత్తె సత్తయ్య, కమలాకర్ రావు, పట్టి వెంకట కృష్ణ, జోగుల శ్రీదేవి, అక్కల రమేష్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణ మూర్తి, పులగం తిరుపతి, మంత్రి రామయ్య, బెడద సురేష్ నాగేశ్వర్ రావు, శైలేందర్ సింగ్ ,తదితరులు పాల్గొన్నారు

# నలు దిశల సరదా నవరాత్రుల దసరా ఆనందోత్సవాలతో విజయదశమి పండగ








**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 3 ,( ప్రజాజ్యోతి ).**

నిర్మల్ జిల్లాలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు నవరాత్రులు రోజుకు ఒక రూపంలో అమ్మను ఆరాధించి భక్తిని చాటారు. జిల్లాలో సుప్రసిద్ధమైన బాసర జ్ఞాన సరస్వతి ఆలయంలో నవరాత్రులు విశేష పూజ నిర్వహించి అమ్మవారిని ఆయా రూపాల్లో పూజించారు .భక్తులు అధిక సంఖ్యలో సరస్వతీ మాతను దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు .పట్టణాలతో పాటు పల్లె పల్లెకు దుర్గామాతను ప్రతిష్టించుకొని 11 రోజులపాటు అమ్మవారి దీక్షలను తీసుకున్నారు. మంటపాల వద్ద ఉదయం సాయంత్రం విశేష పూజలను నిర్వహించుకున్నారు. గురువారం విజయదశమి పురస్కరించుకొని దుర్గామాత ఉద్యాపన పూజల నిర్వహించి అమ్మవారిని నిమజ్జనం చేశారు .నిర్మల్ పట్టణంలోని బంగల్ పేట చెరువులో అమ్మవారి విగ్రహాల నిమజ్జనానికి నిర్మల్ మున్సిపల్ కార్యాలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు .సాయంత్రం జమ్మి వృక్షానికి పూజ నిర్వహించి రావణాసుర వదను ఏర్పాటు చేశారు. పట్టణంలోని ఆయా కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో ఈ ఉత్సవాన్ని తిలకించారు. స్థానిక శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవరకోట ఉత్సవమూర్తులను రథం మీద ఊరేగించి శమీ పూజ వద్దకు తీసుకువచ్చారు. ఆలయ అర్చకులు ఉత్సవానంతరం భక్తులకు వేద ఆశీర్వదినం అందజేశారు ఒకరి కొకరు శమీ ఆకులను బంగారం ఇచ్చి పుచ్చుకోని ఆలింగనం చేసుకున్నారు.

# నిర్మల్‌లో ఘనంగా విజయదశమి ఉత్సవ వేడుకలు

## పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 3 ,( ప్రజాజ్యోతి ).**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగల్ పేట్ లో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యలో నిర్వహించిన విజయ దశమి ఉత్సవాల్లో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శమి పూజ, ఆయుధ పూజ నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి దసరా ఉత్సవాలను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అత్యంత భక్తి శ్రద్ధలతో, నియమ నిష్ఠలతో, ఆనందోత్సహాలతో జరుపుకునే పండుగ దసరా అని పేర్కొన్నారు. రాముడు రావణుని పై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టు పై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ సందర్భమున రావణ వధ, జమ్మి ఆకులకు పూజ చేయటం మన ఆనవాయితీ గా వస్తుందన్నారు. జగన్మాత అయిన దుర్గా దేవి, మహిషాసురుడనే రాక్షసునితో తొమ్మిది రోజులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషముతో జరుపుకున్న పండగ విజయదశమి అన్నారు. ధేశం పట్ల, ధర్మం పట్ల, సంస్కృతి పట్ల ఆరాధన భావం పెరిగేలా ఇప్పటి తరాన్ని తయారు చేయాలి అని పిలుపునిచ్చారు. అందుకు ప్రతీ ఒక్క హిందువు సన్నద్ధం కావాలి అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, ఎస్పీ లు రావణాసుర దహనం చేసారు. ప్రతీ తల్లి జిజియా బాయ్ లా పిల్లలను ఛత్రపతి శివాజీలా, భగత్ సింగ్ లా పెంచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వక్త అప్పాల ప్రసాద్, విశ్వహిందూ పరిషత్ ముఖ్యులు పార్ధ సారధి, మూర్తి ప్రభాకర్, ముప్పిడి రవి, పతికే రాజేందర్ , తో పాటు పట్టణ నాయకులు తాజా మాజీ కౌన్సిలర్లు, పండితులు ఓరుగంటి గుణవంత్ రావు ,సిద్ధాంతి రాజేశ్వర శర్మ హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ 156వ జయంతి వేడుకలు

**భారత జాతిని ఏకతాటిపై నడిపించి బ్రిటీష్ సామ్రాజ్యంపై శాంతి, అహింసలతో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ**

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 3 అక్టోబర్**



బజార్ హత్నూర్ మండల కేంద్రంలో గురువారం 2 అక్టోబర్ నా జాతిపితా మహాత్మా గాంధీ 156వ జయంతి సందర్భంగా. దేశ స్వాతంత్ర్యం కోసం ముందుండి దేశాన్ని నడిపించిన జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్, ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆడే గజేందర్ మాట్లాడుతూ భారత జాతిని ఏకతాటిపై నడిపించి బ్రిటీష్ సామ్రాజ్యంపై శాంతి, అహింసలతో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహాత్ముడు చూపిన బాట, ఆయన ఆచరించిన విలువలు యువతరానికి ఆదర్శం కావాలని, అప్పుడే మనం కలలు కంటున్న నవ భారత నిర్మాణం సాధ్యం అవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరిక లు

**కాంగ్రెస్ పార్టీలో చేరికలు గెలుపే లక్ష్యంగా ముందుకు వెళు న్న ఆడే గజేందర్**

**కాంగ్రెస్ పార్టీలో చేరిన బజార్ హత్నూర్ మండలంలోని మొహద (కాండ్లీ) గ్రామస్తులు, యువకులు**



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 3 అక్టోబర్**

బజార్ హత్నూర్ మండలంలోని మొహద. కాండ్లి.గ్రామస్తులు యువకులు. నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బజార్ హత్నూర్ మండలంలోని మొహద (కాండ్లీ) గ్రామస్తులు, యువకులు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఆడే గజేందర్ ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా, ముందుకు వెళ్ళాలని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు చూసి, వారి పాలన నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయని అన్నారు చేరిన వారు క్రిష్ణ, రాం సాయి, కృష్ణ, జంగు, చందు, సిడం సోమ, గంగా ప్రసాద్, ఇస్రు, సిడం గోపాల్, పరశురాం, సిడం అర్జున్, సిడం సురేందర్, సిడం నగేష్, శ్రీను తదితరులు ఉన్నారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, పాక్స్ చైర్మన్ మందుల రమేష్,రాములు. రమేష్. మురళి గౌడ్ , చంద్రశేఖర్,మౌలానా, యండి సద్దాం, జితేందర్ తదితరులు పాల్గొన్నారు

# నేడు ఖానాపూర్‌లో బతుకమ్మ సంబరాలు

**ఖానాపూర్ అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి )**

హైందవ సంప్రదాయంలో మహిళకు ముఖ్యమైన పండుగలల్లో బతుకమ్మ పండుగ ఒకటి కాగా ఖానాపూర్ పట్టణంలో శనివారం సాయంత్రం జరగనుంది పట్నంలోని ఆయా కూడళ్లలో మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మ పాటలతో ఊరేగింపుగా వెళ్లే సందర్భంలో రాత్రిపూట మున్సిపల్ శాఖ అధికారులు సిబ్బంది పర్యవేక్షించనున్నారు విద్యుత్ శాఖ అధికారులు రోడ్ల పై గల స్ట్రీట్ లైట్లు ఇబ్బందులు కలక్కుండా చూసేందుకు చర్యలు తీసుకోమన్నారు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు శ్రీరామ్ సాగర్ నిండిపోవడంతో ఆ నీటిని విడుదల చేయడం వల్ల ఖానాపూర్ సదర్ మార్ట్ తెనాలి ద్వారా గోదావరి నది తొ పాటు కాల్వ లు నిండుకుండల్లా పొంగిపొర్లుతున్నాయి దీంతో బతుకమ్మ ఆడే మహిళలు జాగ్రత్త వహించి బతుకమ్మ నిమజ్జనం చేసుకొని ఇలాంటి ప్రమాదాలు సంభవించకుండా వెలగాలని ఖానాపూర్ పోలీస్ రెవిన్యూ శాఖల అధికారులు కోరుతున్నారు



# ఘనంగా సద్దుల సంబురం





-9 రోజులపాటు పూల పండుగతో మురిసి
-ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై
-కుల మతాలకతీతంగా పూల పండుగ
-సద్దుల బతుకమ్మగా సాగనంపి


**బోథ్, అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి)**

బోథ్ మండలంలోని దన్నూరు గ్రామంలోని న్యూ కాలనీ వాసులు గురువారం సద్దుల బతుకమ్మ సంబురాలను వేడుకగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ పండుగ విశిష్టతను గూర్చి మహిళలు తెలుపుతూ గునుగు,తంగేడి చామంతి పలు రకాల తీరొక్క పూలతో అందంగా అలంకరించి తొమ్మిది రోజులపాటు గౌరమ్మను మురిపెంగా కొలుస్తూ మురిసిపోవడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో సంబరంగా గంగమ్మ ఒడిలోకి ఐక్యం చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు వైభవంగా నిలిచిన బతుకమ్మ పండుగను వేడుకగా నిర్వహించే ఆనవాయితీ నేటికీ తెలంగాణ పల్లెలలో అనుసరించడం హర్షించదగ్గ విషయం అని కొనియాడారు. ఏదేమైనా ఈ పూల పండుగ కుల మతాలకు ఐక్యంగా నిలుస్తుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు అని తెలిపారు. ప్రకృతి పండుగ అంటేనే ప్రతి ఒక్కరి పండుగ. అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి పూలను పూజించే పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీల కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ లో సాంప్రదాయ పద్ధతిలో దసరా ఉత్సవాలు

**వినూత్న పద్ధతిలో హాజరైన జిల్లా కలెక్టర్, ఎస్పీ**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 3, (ప్రజా జ్యోతి)**



ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ద సరా ఉత్సవాలు సంస్కృతి సంప్రదాయాలు ప్రకారం జరిగా యి. అధికారికంగా జరిగిన ఈ ఉత్సవాలు లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహ జన్ వినూత్న పద్ధతిలో హాజరై పలువురిని ఆకట్టుకున్నారు. తలపై దస్త్రా వేజులు పేట్టుకొ ని, చేతిన ఆయుధాన్ని పట్టుకొ ని చెడుపై మంచి విజయాన్ని సాధించడానికి స్థానిక ఆదిలా బాద్ పట్టణంలోని కన్యకా పర మేశ్వరి ఆలయం వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి రావ ణ దహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐఏఎస్, జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ లు బయలు దేరారు. ద స్నాపూర్ లో నిర్వహించే రావ ణ దహన కార్యక్రమానికి మొ దటగా సంస్కృతి సాంప్రదా యాల పరంగా ఆనవాయితీగా వచ్చే విధంగా మొదటగా ద స్నాపూర్ పట్లా దస్త్రా వేజులు, రావణ దహనం కార్యక్రమా నికి ముఖ్య భూమిక పోషించే ఆ యుధాన్ని పూజా కార్యక్రమా లు వేద పండితుల శాస్త్రోచ రనాల నడుమ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐఏఎస్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ స మక్షంలో పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. మొదటగా ఆ ర్యవైశ్య సంఘం అధికారు ల ను శాలువాతో సత్కరించి దస రా ఉత్సవాలను ప్రారంభించా రు. ఈ కార్యక్రమంలో సెకండ్ బెటాలియన్ కమాండెంట్ నీతి క పంత్, స్థానిక ఆర్డిఓ స్రవంతి, డిఎస్పి ఎల్.జీవన్ రెడ్డి, ఎమ్మా ర్వో, పోలీసు సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## చిన్నారితో సెల్ఫీ దిగిన ఎమ్మెల్యే బొజ్జ పటేల్



**ఖానాపూర్ అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి )**

ఖానాపూర్ పట్టణంలో గురువారం రాత్రి జరిగిన రామ్ లీలా మైదాన్ ప్రభుత్వ కళాశాల గ్రౌండ్లో లో దశకంఠుడి దహన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఓ చిన్నారి ఎమ్మెల్యే తో సెల్ఫీ దిగాలని కోరడంతో పాపను అక్కున చేర్చుకుని తనే సెల్ఫీ ఫోటో దిగి పంపించారు వేలాదిమంది ప్రజలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో చిన్నారి ఎమ్మెల్యే బొజ్జు పటేల్తో తో సెల్ఫీ దిగుతాం అనడం ఆశ్చర్యంతో సబికులను పడవె సింది

## ఘనంగా విజయదశమి శమీ చెట్టుకు పూజలు

**ఖానాపూర్ అక్టోబర్ 3(ప్రజా జ్యోతి )**

ఖానాపూర్ లో విజయదశమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి పట్టణంలోని నాలుగు చోట్ల శమీ పూజ జమ్మి చెట్టుకు ఆయుధ పూజ చేసి పండితులు ప్రారంభించారు అతి సనాతనంగా వస్తున్నటువంటి పవిత్ర గోదావరి నది శ్రీ రామ్ నగర్ లో ఖానాపూర్ ప్రాంతంగా తిమ్మాపూర్ లోని శాంతినగర్ బోడోని కుంట ప్రాంతంలో విద్యానగర్లోని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చోటుతోపాటు రామ్ లీలా మైదానంలో జూనియర్ కళాశాల గ్రౌండ్ లోను షమీ పూజ కార్యక్రమాలు జరిగాయి ఈ సందర్భంగా పట్టణంలో వేల సంఖ్యలో జంబి ఆకును తీసుకొని దాన్ని బంగారంగా తలచి ఒకరికొకరు పరస్పరంగా ఇచ్చుకొని అలైకులాయి (ఆలింగణం ) చేసుకోవడం విజయద శమి పండుగ యొక్క ఆనవాయితీ ఈ సందర్భంగా నాలుగు చోట్ల జరిగిన సెమీ పూజలోనూ ప్రజలు గుంపులు గుంపులుగా గుమ్మి కూడినప్పటికీ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా దసరా వేడుకలువిందు వినోదాలతో జరిగాయి హైందవ సాంప్రదాయంలో ముఖ్యమైన పండగ దసరా కావడం వల్ల అన్ని కుటుంబాల్లో ఎక్కడెక్కడ ఉన్న కుటుం బ సభ్యులు అంతా కలిసి ఆనందంగా జరుపుకునే పండగ కావడం వల్ల ప్రతి ఇంట బందులతో కుటుంబాలు కళకళలాడాయి

## భక్తిశ్రద్ధలతో దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 3 అక్టోబర్**



బజార్ హత్నూర్ మండల కేంద్రంలో నవరాత్రులు పూజలందుకున్న దుర్గామాత నిమజ్జనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పులాజి బాబా కాలనీలోని ఆదివాసులు శుక్రవారం దుర్గమ్మకు పూజలు చేశారు, అనంతరం అన్నదానం చేశారు. తరువాత నిమజ్జన శోభాయాత్ర జరిగింది. యాత్రలో భాగంగా మహిళలు, యువకులు, చిన్నారులు, ఉత్సాహంగా నృత్యాలు చేశారు, మహిళలు మంగళ హారతులతో అమ్మవారి ముందు నడిచారు. ఈ కార్యక్రమంలో పులాజి బాబా కాలనీవాసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన 45వ సంవత్సరాల నవరాత్రి వేడుకలు

## ఆధ్యాత్మికతలో యువత కృషి అభినందనీయం.. హైటెక్ తాజా మాజీ కౌన్సిలర్ అయ్యన్నగారి రాజేందర్.








**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 3 ,( ప్రజాజ్యోతి ).**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక బాగులవాడలో 45వ సంవత్సర దుర్గా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవాలలో గత కొన్ని సంవత్సరాల నుంచి విశేషంగా కృషి చేసిన వారిని ఘనంగా దుర్గా అమ్మవారి జ్ఞాపకతో సత్కరించారు ఈ కార్యక్రమంలో బాగులవాడ కాలనీకి చెందిన పలువురు నాయకులు కుల పెద్దలు పాల్గొన్నారు కాలనీలో గల తాజా మాజీ కౌన్సిలర్లు అయ్యన్న గారి రాజేందర్ అలాగే సముందర్ పెల్లి రాజేందర్లు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ అయ్యన్న గారి రాజేందర్ మాట్లాడుతూ ఈనాటి యువత ఎక్కువగా దుర్గ మాలలు వేసుకొని అమ్మవారి దీక్షలు తీసుకున్నారని అభినందించారు వారిని ఉద్దేశించి మాట్లాడుతూ యువత మాలలు వేసుకున్నప్పుడు ఆ మాలలకు గల విలువను కాపాడాలని దానికి యువతలో ఉన్న చెడు అలవాట్లను దూరం చేసుకోవాలని అలాంటప్పుడే మాలలకు విలువ చేకూరుతుందని ఈనాటి యువతనే హిందుత్వాన్ని సనాతన ధర్మంలో ఉండే ఆధ్యాత్మికతను కాపాడేవారని అన్నారు అలాగే యువత ముందుకు నడిచి రాబోయే రోజుల్లో ఇంకా ఎక్కువగా ఇలాంటి కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు అలాగే కాలనీకి చెందిన నాయకులు సమందర్ పెల్లి కిషన్ మాట్లాడుతూ గత 45 సంవత్సరాలుగా దుర్గా అమ్మవారి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు 1981 నుంచి ప్రతి సంవత్సరం నవరాత్రి ఉత్సవాల్లో ఎవరైతే ముందున్నారో వాళ్లందరినీ స్మరించుకోవడం అవసరముందని అందరినీ గుర్తు చేసుకుని వారందరి కృషి ఫలమే ఈనాడు ఈ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు ఈ సందర్భంగా ఉత్సవాలలో విశేషంగా కృషి చేసిన వారిని అమ్మవారి మెమెంటో శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు ఈ కార్యక్రమంలో కాలనీకి చెందిన తాజా మాజీ కౌన్సిలర్లు అయ్యన్న గారి రాజేందర్ సమందర్ పెల్లి రాజేందర్ తో పాటు కాలనీకి చెందిన సముందర్ పెల్లి కిషన్, చింతపండు పోశెట్టి, అల్లం భాస్కర్ ,ఆడప నవీన్ ,మూట గణేష్,అడప నవీన్ చింతపండు ప్రవీణ్, మే%శీ%గా రాజ్ కుమార్, అడప శ్యామ్,చిట్యాల అక్షయ్ ( సన్నీ ) ధర్మాజీ అఖిల్ ,సమందర్ పెల్లి లోకేష్, చిట్యాల వంశీ, గొజ్జ రమణ మరియు ఆంజనేయ యువజన సంఘ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు ,మహిళలు పాల్గొన్నారు.

# మహాత్ముని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా



**ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 2 , (ప్రజా జ్యోతి)**

మహాత్ముని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల ని ఉట్నూర్ సమగ్ర గిరిజన అ భివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికా రి ఖుష్బూ గుప్తా అన్నారు.గాంధీ జయంతిని పురస్కరించుకుని కార్యాలయ ఆవరణలో ఏర్పా టు చేసిన కార్యక్రమంలో పాల్గొ ని మహాత్మా గాంధీ చిత్ర పటా నికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ స్వాతంత్ర్యపో రాటంలో ప్రజలందరినీ ఏకం చేసి దేశ ప్రజలకు స్వేచ్ఛ స్వా తంత్రాలను అందించడంకోసం కృషి చేశారని తెలిపారు. శాం తి, అహింస మార్గాలతో స్వా తంత్రోద్యమాన్ని నడిపించార ని, సామరస్యంతో సమస్యలు పరిష్కరించుకోవచ్చని, ఆచ రించి చూపారని తెలిపారు. మ హాత్మాగాంధీ చూపిన మార్గం సదా అనుసరణీయమని తెలి పారు. మహనీయుడు సూచిం చిన సూత్రాలను ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలని, మొక్కలు విరివిగా నాటి ప ర్యావరణాన్ని పరిరక్షించాలని తెలిపారు. విజయదశమి సం దర్భంగా కార్యాలయం సిబ్బం దికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.ఓ. సందీప్ కుమార్, ఐ.సి.డి. ఎ స్.సి. ఉమా, మేనేజర్ శ్యామ లదేవి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో శ్రీ ఏక్ నాథ్మ హారాజ్ ను దర్శించుకున్న మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు




**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 3, (ప్రజా జ్యోతి)**

మహారాష్ట్ర రాష్ట్రం లోని నాందే డ్ జిల్లా కందర్ తాలూకా లోని ఉంరాజ్ దాక్రె పందర్ పూర్ లో ని శ్రీ ఏక్ నాథ్ మహారాజ్ ను మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సో యం బాపూరావు దర్శించుకు న్నారు. ముందుగా ఆలయాని కి చేరుకున్న మాజీ ఎంపీకి ఆ లయ అర్చకులు ఘన స్వాగ తం పలికి మహారాజ్ జ్ఞాపిక ను అందజేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వీరి వెంట గుడిహ త్నూర్ మండల పెద్దలు ఉన్నా రు.

# దసరా సందర్భంగా మేధా మిత్రుల కలయిక



**బోథ్,అక్టోబర్,3 (ప్రజా జ్యోతి)**

సోనాల మండల కేంద్రంలోని మేధా మిత్రుల కలయిక జరిగింది. సోనాల మండల కేంద్రానికి చెందిన కొంత మంది యువకులు ఉద్యోగరీత్యా వివిధ ప్రాంతాల్లో నివసించడంతో దసరా మహోత్సవం సందర్భంగా శుక్రవారం రోజు సోనాలలో ఆత్మీయ మిత్రుల కలయిక జరిగింది. ఈ కలయికలో మేధా మిత్రులు మాట్లాడుతూ ఉద్యోగరీత్యా ఎవరికి వారు తీరిక లేకుండా ఉండటంతో మళ్ళీ అందరూ కలుసుకోవడం సంతోషంగా ఉంది అన్నారు.

# ఫిజియోథెరపీలో డాక్టర్ పట్టా అందుకున్న ఎలికి రమ్య

**లక్ష్మణచాంద, అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి)**



మండలంలోని చామన పెల్లి గ్రామానికి చెందిన ఎలికి పెద్దన్న లక్ష్మి కూతురు ఎలికి రమ్య ఇటీవల బ్యాచులర్స్ ఆఫ్ ఫిజియోథెరపీలో డాక్టర్ పట్టా అందుకున్న సందర్భంగా శుక్రవారం రోజున చామన పెల్లి గ్రామ నాయకులు రమ్య ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఫిజియో థెరపీ లో డాక్టర్ పట్టా అందుకున్న సందర్భంగా ఆమెను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు అయిట్ల సుదర్శన్, మాజీ సర్పంచ్ గంగాధర్, మాజీ ఉప సర్పంచ్ కమ్మరి రమణ, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ విజయం సాధించాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.. ఆయుధ పూజలో పాల్గొన్న జిల్లా ఎస్పీ

పోలీసు సాయుధ భాండాగా రంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు

గాలిలోకి కాల్పులు జరిపి విజ యదశమి వేడుకల ప్రారంభం

ఆయుధ భాండాగారం, వాహ నాలకు, బాంబులను కనుగునే యంత్రాలకు పూజ

జిల్లా ప్రజలకు, పోలీసులకు, వారి కుటుంబ సభ్యులకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ





ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 3, (ప్రజా జ్యోతి)

విజయదశమి పర్వదిన వేడు కలు జిల్లావ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో, ఆనందోత్సా హాల నడుమ,భక్తి శ్రద్ధలతో ప్ర జలు ఘనంగా జరుపు కున్నా రు. ఆదిలాబాద్ లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆ ధ్వర్యంలో పోలీసులు దసరా పండుగ ఘనంగా జరుపు కు న్నారు. ఉదయం స్థానిక పోలీ స్ హెడ్ క్వార్టర్స్ లోని ఆయు ధ భాండాగార మందిరంలో జి ల్లా ఎస్పీ, పోలీసు అధికారులు వేద పండితుల మంత్రోచ్చార ణల మధ్య సాంప్రదాయ బ ద్ధంగా,దుర్గామాత సన్నిధిలో ప్ర త్యేక పూజలు నిర్వహించారు. విజయానికి చిహ్నంగా ఆకాశం వైపు తుపాకితో ఐదు రౌండ్లని కాల్చి విజయదశమి వేడుకల ను ప్రారంభించారు. అనంతరం సాయుధ పోలీస్ విభాగంలోప నిచేస్తున్న పోలీసు వాహనాల విభాగంలో సిబ్బందితో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజ లకు విజయదశమి శుభాకాంక్ష లు తెలియజేస్తూ,ప్రజలు ఘ నంగా విజయదశమి ఉత్సవా లను జరుపుకున్నారని, జిల్లా లో ప్రశాంత వాతావరణం నెల కొల్పడానికి పోలీస్ శాఖ అహ ర్నిశలు శ్రమిస్తున్నట్లు తెలిపా రు. జిల్లా వ్యాప్తంగా దుర్గాదేవి నిమజ్జన శోభాయాత్రఉదయం వరకు కొనసాగి ఎలాంటి అ వాంఛనీయ సంఘటనలు చో టు చేసుకోకుండా ప్రశాంతంగా పూర్తయిందని తెలిపారు. పోలీ స్ శాఖలో ఆయుధాలు కీలక పాత్ర పోషిస్తాయని, సాయిధ బలగాల సంరక్షణలో భద్రపరు స్తారని తెలిపారు. జిల్లా ప్రజ లందరికీ విజయదశమి సంద ర్భంగా విజయం చేకూరాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమం లో డిఎస్పి కమతం ఇంద్రవర్ధ న్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంక టి, టి మురళి, ఎన్ చంద్రశేఖ ర్, రిజర్వ్ సబ్ ఇన్స్పె క్టర్లు, రి జర్వ్ సిబ్బంది డాగ్ స్క్వాడ్, బాంబు డిస్పోజల్ టీం, మోటా ర్ ట్రాన్స్పోర్ట్ టీం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బకాయిలు చెల్లించిన సంఘ సభ్యులకు మంచి భవిష్యత్తు

## ఐకెపి క్లస్టర్ సీసీ త్రిమూర్తులు

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 3, (ప్రజా జ్యోతి)



స్వయం సహాయక సంఘం లోని సభ్యులు తీసుకుంటున్న ప్రతి రుణాలను సక్రమంగా చె ల్లించే సభ్యులకు మంచి భవి ష్యత్తు ఉంటుందని క్లస్టర్ సీసీ లు త్రిమూర్తులు, శ్రీరామ్, బా లాజీ యాదవ్ లు అన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని నిరు పేద పేద మహిళల ఆర్థికంగా బలోపేతం కోసం అందిస్తున్న ప్రతి రుణాలను సంఘంలోని సభ్యురాలు తీసుకుంటున్న ప్ర తి రుణాలను సక్రమంగా చెల్లిం చే సంఘ సభ్యులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, బకా యిలు సకాలంలో చెల్లించాల ని, ముత్నూర్ క్లస్టర్ సిసిలు శ్రీరాం బాలాజీ యాదవ్ మహి ళలని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని జై హను మాన్ వివో సమావేశానికి హాజ రయ్యారు. ఈ సందర్భంగా త్రి మూర్తులు మాట్లాడుతూ మ హిళల అభివృద్ధి దృష్టిలో పె ట్టుకొని ఆర్థికంగా బలోపేతం కోసం బ్యాంకు సిఐఎఫ్ ఈ గ్రేట్ ఎస్ వి ఈ పి సిఐఎఫ్ రుణాల ను ప్రతినెలా సక్రమంగా చెల్లిస్తే వారికి మరింత రుణాలు అంది స్తామని అన్నారు. తీసుకుంటు న్న రుణాలతో చిన్న చిన్న వ్యా పారాలు చేసుకొని ఆర్థికంగా మహిళలు బలోపేతం కావాల ని అన్నారు. ప్రతినెల గ్రామ సంఘంలోని స్వయం సహా యక సంఘాలు క్రమం తప్ప కుండా సమావేశాలు నిర్వహిం చాలని అన్నారు. ప్రతి సంఘా నికి పంచ సూత్రాలైన ప్రతి నెల క్రమం తప్పని సమావేశాలు పొదుపులు, అప్పులు, వసూ లు చేయడం, తిరిగి అప్పులు చెల్లించడం, సమావేశంలోనే పుస్తక నిర్వహణ చేయడం వం టి పంచ సూత్రాలు ప్రతి స్వ యం సహాయక సంఘంలో పా టించాలని అన్నారు. స్వయం సహాయక సంఘాలకు సమా వేశాలు గుండెకాయ లాంటివ ని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు మహిళా సంఘాల స భ్యులకు అమలు చేస్తున్న బీ మా పథకాలైన పీఎం జేజేబి వై పి ఎం ఎస్ బి వై అటల్ పెన్షన్ యోజన రుణాల భీమా ప్రమా ద బీమా పథకాలపై మహిళా సంఘాలకు అవగాహన కల్పిం చారు. ఈ సమావేశంలో సీసీ క్లస్టర్ త్రిమూర్తులైన శ్రీ రామ్ బాలాజీ యాదవ్ గ్రామ సం ఘం అధ్యక్షులు, కార్య నిర్వా హక సభ్యులు వివోఏ తదిత రులు పాల్గొన్నారు. ఈ సమా వేశంలో ఈ గ్రేట్ ఈ ఐ ఎఫ్ 5000 ఈ గ్రేట్ స్త్రీనిధి మొండి బకాయిలు 6000 పొదుపులు 1800 రూపంలో వసూలు చే శారు.

## బజార్ హత్నూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ- జిల్లా ఎస్పీ

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచనలు



బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 3 అక్టోబర్

బజార్హత్నూర్ మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరూ విధుల్లో క్రమశిక్షణ సమయపాలన పాటించడం తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఎన్నికల దృష్ట్యా సిబ్బంది సంసిద్ధంగా ఉండాలి. కేసుల దర్యాప్తు నేర పరిశోధనలో నాణ్యతతో పనిచేసి బాధితులకు న్యాయం చేకూర్చాలి . స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి పెండింగ్స్ లేకుండా చూడాలి. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి 5%ా% విధానం అమలు చేయాలి స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులను గౌరవంగా సమానపరచాలి. అలాగే మాదకద్రవ్యాల వినియోగం. సైబర్ క్రైమ్. డిజిటల్ ఫ్రాడ్ వంటి సమస్యలపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. యువత చెడు వ్యసనాలకు బారిన పడకుండా ఉన్నత విద్య వైపు దృష్టి సాధించేలా ప్రోత్సహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల్లో పోలీసులపై విశ్వాసం పెంపొందించేలా కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి. బోత్ సి ఐ ఏ వెంకటేశ్వరరావు. బజార్ హత్నూర్ ఎస్సై సంజయ్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## మండల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం



లక్ష్మణ చాంద, అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి)

మండలంలోని కనకాపూర్ గ్రామంలో గల కెవిఎస్ఆర్ గార్డెన్ లో శుక్రవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో, నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల దృష్ట్యా అర్హులైన వారిని పోటీదారులుగా ఎంపిక చేసుకోవాలని మండల కార్యకర్తలతో నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఎర్ర రఘునందన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఒడ్నాల రాజేశ్వర్, ఏఎంసి వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొంద్ర నరేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నారా గౌడ్, మాజీ సర్పంచ్ ప్రతాపరెడ్డి కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయదశమి వేడుకల్లో పాల్గొన్న కంది శ్రీనివాసరెడ్డి దంపతులు





**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 3, (ప్రజా జ్యోతి)**

చెడు పై మంచి సాధించిన విజ యానికి ప్రతీకగా విజయ దశ మి పండగను జరుపుకుంటా మని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.ఆదిలాబాద్ పట్ట ణంలోని డైట్ మైదానంలో స నాతన హిందూ ఉత్సవ సమి తి ఆధ్వర్యంలో జరిగిన దసరా వేడుకులకు ఆయన తన సతీ మణి కంది మౌనా శ్రీనివాస రె డ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్ర మాన్నిప్రారంభించారు. జమ్మి చెట్టుకు పూజలు చేసిన అనం తరం జాతిపిత మహాత్మ గాం ధీ, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా వారి చి త్రపటాలకు పూలమాలలు వే సి ఘన నివాళ్లు అర్పించారు. అనంతరం కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అటు రామాయ ణంలో ఇటు మహాభారతంలో నూ విజయ దశమి పర్వదిన ప్రాశస్త్యాన్ని ఉదా హరణలతో వివరించారు. ఆయన ప్రసంగా నికి సభికుల నుండి చప్పట్ల ద్వారా మంచి స్పందన కనిపిం చింది. హిందూ ధర్మాన్ని చాటి చెప్పేలా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న సనాతన హిం దూ ఉత్సవ సమితి కార్యవర్గా న్ని ఆయన అభినందించారు. సమితి ద్వారా చేపట్టే కార్యక్ర మాలకు ఎవరైనా ఆటంకం క లిగించాలని చూస్తే భక్తులే తగి న బుద్ధి చెబుతారని అన్నారు. మంచి కార్యక్రమాలు చేపట్టే స నాతన హిందూ ఉత్సవ సమి తికి తన అండదండలు ఎల్ల ప్పుడూ ఉంటాయన్నారు. భవి ష్యత్తులోనూ ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించాలని సమితి కార్యవర్గాన్ని కోరారు. అనంతరం రావణ దహన పూ జలో పాల్గొని దశకంఠుని బొ మ్మకు నిప్పంటించారు. రావణ దహనాన్ని ఆసక్తికొద్ది పలువు రు తమ మొబైల్స్ లో చిత్రీక రించుకొన్నారు. అంతకు ముం దు నిర్వహించిన నాగపూర్ ఆ ర్కెస్ట్రా బృంద కళాకారుల భక్తి పాటలు, నృత్యాలు అలరిం చాయి. ఈ కార్యక్రమంలో మా జీ మంత్రి జోగురామన్న, ము డుపు మౌనీష్ రెడ్డి, సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్య క్షులు ప్రమోద్ కుమార్ ఖత్రి , గౌరవ అధ్యక్షులు నర్సాగౌడ్, కార్యదర్శి సూర్యకాంత్ మాధ వ్ , కోశాధికారి రేణు కుంట ర వీందర్, కార్యనిర్వహక కార్య దర్శి కందుల రవీందర్, సభ్యు లు, సంతోష్, సీను, సంతోష్ అగర్వాల్, శ్రీనివాస్, దశరథ్, నర్సింలు, మహిపాల్ , నర్సో జీ, రాజు, పట్టణం నుండే కా కుండా పరిసర ప్రాంతాల నుం డి వేలాది మంది భక్తులు పా ల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు కలిగిం చిన వ్యక్తిపై కేసు నమోదు

రోడ్లపై పుట్టినరోజు వేడుకలు నిషేధం

జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

నిందితుడు మహాకాళి అజయ్ మరియు కొందరి వ్యక్తులపై ప బ్లిక్ న్యూసెన్స్, 30 పోలీస్ యాక్ట్ ఉల్లంఘన, అనుమతు లు లేకుండా మీటింగ్ నిర్వహిం చిన సెక్షన్లతో మావల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు

30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ముందస్తు అనుమ తులు తప్పనిసరి

వివరాలను వెల్లడించిన ఆది లాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 3, (ప్రజా జ్యోతి)**

గత నెల 19వ తారీఖున న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ లో అను మతులు లేకుండా షెల్కే అజ య్ ఏ మహాకల్ అజయ్ అనే వ్యక్తి అనుమతులు లేకుండా రోడ్డుపై పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన కారణంగా అత నిపై, అతని అనుచరులపై మా వల పోలీస్ స్టేషన్ లో కేసు న మోదు చేయబడిందని ఆదిలా బాద్ డిఎస్పిఎల్ జీవన్ రెడ్డి వి వరాలను వెల్లడించారు. గత నెల 19వ తారీఖున అను మ తులు లేకుండా రోడ్డుపై అ తని పుట్టినరోజు వేడుకలను పబ్లిక్ న్యూసెన్స్ మరియు రోడ్డును అడ్డుకోవడం, అనుమతులు లేకుండా టపాసులు కాల్చడం, అరుపులు శబ్దాలతో చుట్టు పక్కల ప్రజలకు ఇబ్బందులు కలిగించిన కారణంగా ఈ ఘట న పై ఈరోజు మావల పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 52 8/2025, %బ/ంవష 126(2), 292, 226 తీ/ష% (3)(5), సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. ప్రజా ప్రదేశాలలో అనుమతులు లేకుండా పుట్టినరోజు వేడుక లు చేయడం ప్రజలకు ఇబ్బం దులు కలిగించడం లాంటివి చట్ట విరుద్ధమని తెలిపారు. ఒకరి పుట్టినరోజు వేడుకలు ఇతరులకు ఇబ్బందులు కలగ కుండా ఉండాలని తమ ఇంటి వద్ద వేడుకలను నిర్వహించు కుంటే మంచిదని తెలియజే శారు. మహాకాళి గ్రూప్, టైగర్ గ్రూప్, ఈగల్ గ్రూప్, యువశక్తి గ్రూప్ అంటూ కొందరు తమ గ్రూపు అధ్యక్షుల పుట్టినరోజు వేడుకలను రోడ్లపై నిర్వహిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిం చడం, 30 పోలీస్ యాక్ట్ అమ లులో ఉన్నందున వాటి ఉల్లం ఘనలకు, రోడ్డుపై ఉన్న వాహ నదారులకు ఇబ్బందులు కలి గించడం, చట్ట ప్రకారం కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.పబ్లిక్ స్థలాల లో పుట్టినరోజు వేడుకలలో ట పాసులు కాల్చడానికి అనుమ తులు లేవు ముఖ్యంగా ఫైర్ క్రా కర్స్, కోల్డ్ ఫైర్ క్రాకర్స్ అంటూ టపాసులు కాల్చిన వారి పై, పే పర్లు చల్లడం, ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు.జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రౌడీయిజంపై, గ్యాంగర్ల పై, భూమాఫియా దార్లపై, గం జాయి పై ఉక్కు పాదం మోపు తున్నట్లు ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు ప్రజలు ఎలాంటి సమాచారం ఉన్న జిల్లా పోలీస్ యంత్రాంగానికి తెలియజేయాలని సూచించా రు. ఈ కార్యక్రమం లో మావల సీఐ కర్ర స్వామి, ఎస్సైలు ఎల్ ప్రవీణ్, రాజశేఖర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చోడ లో జనహిత వేదిక




**ఇచ్చోడ, అక్టోబర్ 3, (ప్రజా జ్యోతి)**

విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇచ్చోడ పట్టణంలో జన హిత వేదిక (ఎన్ జి ఓ) అనే సంస్థను శుక్ర వారం ప్రారంభించారు. ఈ కా ర్యక్రమం లో అనేక మంది ప ట్టణ ప్రముఖులు, రిటైర్డ్ ఉ ద్యోగులు పాల్గొని వారి వారి అభిప్రాయాలను తెలిపారు. ప్రజా సమస్యలు, విద్య, వై ద్యం, వ్యవసాయం, పర్యావ రణ తదితర అంశాల పట్ల ధృష్టి కేంద్రీకరించి, పరిష్కరిం చే దిశగా అడుగులు ముందు కు కొనసాగించాలని నిర్ణహిం చాలని ఈ వేదిక నిశ్చయిం చింది.

**కార్యవర్గం ఎన్నిక....**

ఈ సంద ర్భంగా కార్యవర్గం కూడా ఎన్నుకున్నారు. అధ్య క్షుడుగా విశ్రాంతి మండల త హసీల్దార్ కిన్నెర్ల మనోహర్ రె డ్డి, ప్రధాన కార్యదర్శి గా విశ్రాం తి ఉపాధ్యాయుడు రమేష్, కో శాధికారిగా వీకే ప్రకాష్, ఉపా ధ్యక్షులుగా బొడ్డు భోజారెడ్డి , అంబయ్య, సంయుక్త కార్యద ర్శిలుగా విశ్రాంతి ఉపాధ్యాయు డు భోజారెడ్డి, ఇస్తారి , సలహా దారులుగా విశ్రాంతి ఉపాధ్యా యుడు జీవన్ రెడ్డి, ఆరోగ్య శా ఖ అధికారి బ్రహ్మానంద రెడ్డి, సాంస్కృతిక ఆర్గనైజర్ గా గ ట్టు నర్సయ్య, క్రీడల శాఖ ఆర్గ నైజర్ గా తోట వెంకట్రావు ల తో 21 మంది సభ్యులతో కమి టినీ ఏర్పాటు చేశారు. రాజకీ యాలకు అతీతంగా జనహిత వేదిక ఆవిర్భావం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రె స్ నాయకులు

**కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 3, (ప్రజా జ్యోతి)**

తలమడుగు మండలంలోని సాయిలింగి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చట్ల వెంకన్న, ఆది దయాకర్, ఎగ్గ చిన్నన్న శుక్రవారం అధికార కాంగ్రెస్ పార్టీని తలదన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమ క్షంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వా రికి గులాబీ కండువా కప్పి పా ర్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారు మాట్లాడుతూ బోథ్ ని యోజకవర్గం అభివృద్ధి చెందా లంటే అది కేవలం అనిల్ జాద వ్ తోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రజలను మోసం చే యడంతో ప్రజల ముందు పరు వు పోతుందని బీఆర్ఎస్ లో చేయడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాన్ని ప్రజల ముందు ఉం చాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ వెం కటేష్, చర్లపల్లి శ్రీనివాస్ రెడ్డి, పొచ్చన్న, ప్రమోద్ తదితరులు ఉన్నారు

# ఆపద సమయంలో అతివల కు అండగా ఆదిలాబాద్ షి టీం బృందం

**మహిళలు,చిన్నారుల భద్రత సురక్షత ముఖ్యం : జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్**

**ఈనెల లో ఆకతాయిల వేధిం పుల పై ప్రత్యేక దృష్టి సారింపు**

**దుర్గా నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్న షీ టీం బృందం**

**మహిళలను వేధించిన, మహి ళల సమస్యల కై అందుబాటు లో ఆదిలాబాద్ షీ టీం**

**20 అవగాహన కార్యక్రమాల నిర్వహణ.. గత నెలలో 119 సార్లు హాట్ స్పాట్ ల తనిఖీ**

**24 ఈ పెట్టి కేసుల నమోదు.. 6 కౌన్సిలింగ్ నిర్వహించి సమ స్య పరిష్కారం**

**పట్టణం లో 9 మంది పై, 9 రెడ్ హ్యాండ్ కేసులు.. మావల పోలీస్ స్టేషన్ లో నమోదు**




**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 3, (ప్రజా జ్యోతి)**

ఆపద సమయంలో అతివల కు అండగా ఆదిలాబాద్ షి టీం బృందం 24 గంటలు అం దుబాటులో ఉంటూ సేవలంది స్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఐపీఎస్ తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో మహిళ లు, చిన్నారుల భద్రతకై, రక్షణ కై ఆదిలాబాద్ జిల్లా షీటీం బృందం అందుబాటులో ఉం టూ సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల రక్షణకై విధులను నిర్వ ర్తిస్తుందని అన్నారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడు తూ దుర్గా నవరాత్రి ఉత్సవా లలో రాత్రి సమయాలలో ఆక తాయిలు అల్లరి చేస్తూ మహి ళలను వేధించిన సందర్భాల లో రెడ్ హ్యాండెడ్ గా ఈ నెల లో 16 కేసులు నమోదు చేసిన ట్లు, షీ టీం బృందం ప్రత్యేకంగా రాత్రి సమయాలలో రద్దీ ఎక్కు వగా ఉండే ప్రదేశాలలో సంచరి స్తూ మహిళలను వేధిస్తున్న వా రిపై దృష్టి సారించిందని తెలి పారు. జిల్లా వ్యాప్తంగా ఆది లాబాద్ షీ టీం బృందాలు యు వతులకు, విద్యార్థిని విద్యార్థు లకు, పని స్థలాలలో మహిళల కు ప్రత్యేకంగా 20 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చైత న్య పరచడం జరుగుతుందని, ఈ సందర్భంగా సెప్టెంబర్ నెల లో షీ టీం బృందాల ద్వారా 24 ఈ పెట్టీ కేసుల నమోదు చేయ డం జరిగిందని తెలిపారు. షీ టీం బృందాలు నెల రోజులలో జిల్లా వ్యాప్తంగా 119 హాట్స్ స్పాట్ లలో తనిఖీ చేయడం జరిగిందని, పలు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ని ర్వహించడం జరిగిందని తెలి పారు. షి టీం బృందం సభ్యు లు చకచక్యంగా వ్యవహరిస్తూ నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక బృందంచే మహిళలకు రక్షణ గా, మహిళలు వేధింపులకు గురికాకుండా అడ్డుపడుతూ ఆకతాయిల పట్ల చట్టపరంగా వ్యవహరిస్తూ ఉందని తెలిపా రు. 6 కౌన్సిలింగ్ ల ద్వారా కే సులలో పరిష్కారం చూపబ డిందని తెలిపారు. ఆపత్కాల సమయంలో ఆదిలాబాద్ షి టీం బృందాలను సంప్రదించా లంటే 8712659953 నం బర్ కు ఫోన్ ద్వారా సంప్రదిం చాలన్నారు. 5 గ్రామాలలో కా ర్యక్రమాలు నిర్వహించి మహి ళల పట్ల జరిగే నేరాలపై, చైల్డ్ మ్యారేజ్, సైబర్ నేరాలపై, సో షల్ మీడియా నేరాలపై, చిన్నా రులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై అవగాహనలు కల్పించి చై తన్యపరచడం జరిగిందని తెలి పారు. ఈ నెలలో మహిళల స మస్యలతో దాదాపు 31 మొబై ల్ ఫోన్ కాల్స్ వచ్చినట్లు వారి కి తగిన సమస్య పరిష్కారాని కి కృషి చేసినట్లు తెలిపారు. షీ టీం బృంద సభ్యులు ఏఎస్ఐ బి సుశీల, హెడ్ కానిస్టేబుల్ వాణిశ్రీ, మహిళా సిబ్బంది షీ టీం సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.




**9 మంది ఆకతాయిలపై మా వల పోలీస్ స్టేషన్లో 9 కేసులు నమోదు**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 3, (ప్రజా జ్యోతి)** ఆపద సమయంలో అతివల కు చీటీ బృందం అండగా ఉం టుందని మహిళలు, చిన్నారు ల భద్రత,సురక్షిత ముఖ్యంగా పనిచేస్తుందని, ఆకతాయిల వేధింపులపై ప్రత్యేక దృష్టి సా రించి దుర్గా నవరాత్రి ఉత్సవా లలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్న షీ టీం బృందం మహిళలను వేధించినా, మహిళల సమస్య లపై అందుబాటులో ఉంటుంద ని, ఈ నెలలో 20 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, గత నెలలో 119 సార్లు హాట్ స్పాట్ లను తనిఖీ చేసి 24 పెట్టి కేసులు నమోదు చేయడం జరిగిందని, ఆరు కౌ న్సిలింగ్ కార్యక్రమాలు నిర్వ హించి సమస్యలను పరిష్కరిం చినట్లు ఆయన తెలిపారు. గు రువారం ఒక్కరోజు సాయం త్రం పట్టణంలో 9 మందిపై రెడ్ హ్యాండ్ కేసులు మావల పోలీ స్ స్టేషన్ లో నమోదు అయిన ట్లు ఎస్పి వివరించారు. ఒక్క రోజే దసరా సందర్భంగా రాత్రి సమయంలో దస్నాపూర్ ప్రాం తంలో మహిళలను వేధించిన, ఆకతాయి చేష్టలు చేసిన 9 మంది యువకులపై మావల పోలీస్ స్టేషన్ లో 9 కేసులు నమోదు చేయబడినట్లు తెలి పారు. షిండే రాహుల్,యోగేష్ పద్మశాలి విట్టల్,షిండే నితిన్, అడలోలు నరేష్, రోహిత్, బొం పల్లి ప్రసాద్,షేక్ పర్వేష్, ధూత్రి పరమేశ్వర్ వీరందరూ ఆదిలా బాద్ పట్టణానికి చెందిన వార ని వీరిపై మావల పోలీస్ స్టేష న్ లో కేసు నమోదు అయింద ని తెలిపారు. రెండు రోజుల క్రి తం ఆదిలాబాద్ నుండి కేలా పూర్ వెళ్లే పాదయాత్ర సమ యంలో మహిళను వేధించిన వ్యక్తి మడావి ధత్తు పై కేసు న మోదు చేయడం జరిగిందని తెలిపారు.మహిళలకు, చిన్నా రులకు రక్షణగా ఆదిలాబాద్ పోలీస్ వ్యవస్థ 24 గంటలు అందుబాటులో ఉంటూ సేవ లందిస్తుందని హామీ ఇచ్చారు.

## అందరూ బాగుండాలని కోరు కునేది హిందువు మాత్రమే ఘనంగా దసరా ఉత్సవాల ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 3, (ప్రజా జ్యోతి)**

హిందువులు ఏ చిన్న పూజ చే సిన అందరూ బాగుండాలని కో రుకుంటారని, మనం కోరుకు న్నట్టు మిగతావారు కోరుకోరని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. దసరా పండు గ సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలోని కన్యకా పరమేశ్వ రి ఆలయం వద్ద పూజా కార్య క్రమాలు నిర్వహించి రావణ దహన కార్యక్రమానికి బయ లుదేరారు. దస్నాపూర్ లో ఏ ర్పాటు చేసిన రావణ దహన కార్యక్రమాన్ని కి ముందు సభ లో మాట్లాడారు. హిందువులం టే జీవన విధానం నేర్పించే వ్య వస్థ అన్నారు. ప్రపంచ దేశాలు భారతదేశం గురించి మాట్లాడు కుంటున్నారని గుర్తు చేశారు. హిందూ దేశం గొప్పదని తెలి పారు. ఎవరి గురించి చెడు కో రుకోలేని మనం. అందరూ బా గుండాలని కోరుకునే మనం ప క్షులను,ఆవులను గోవులను పూజించే మనం పక్కకు జరు గుతున్నటువంటి పరిస్థితుల్లో మనం గమనించాలన్నారు. మన పక్క దేశాల నుంచి ఉన్న టువంటి పరిస్థితులు గమనిం చాలని అన్నారు. ఎందుకు దా డులు జరుగుతున్నాయి, గు ర్తించాలన్నారు. ప్రపంచంలో అ తిపెద్ద ప్రజాస్వామ్యం దేశం గ ల భారతదేశంలో శాంతియు తంగా ఉన్నదంటే హిందువుల వ్యవస్థల వలన సాధ్యమైందని అన్నారు. ఈ సందర్భంగాదుర్గా దేవిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తు న్నానన్నారు. ఆదిలాబాద్ జి ల్లాకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సహకారంతో మంజూరు చేసిన ఆదిలాబాద్ ఎయిర్ పో ర్ట్ పనులు వచ్చే దసరా లోపు ప్రారంభించేలా దుర్గాదేవి నిం డు మనసుతో ఆశీర్వదించాల ని కోరుతున్నానని అన్నారు. ఆదిలాబాద్ నుండి ఆర్మూర్ రైల్వే తొందర్లోనే ప్రారంభం అ వుతుందని అన్నారు. చాలా మంది అనుకున్నారు అదిలా బాదులో ఏముందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆదిలా బాద్ కు వచ్చి అదిలాబాదులో ఎయిర్పోర్ట్ ట్రైనింగ్ సెంటర్ రూ.7 వేల కోట్ల తో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాన న్నారు. ఎవరికి ఎప్పుడు ఏ కష్టం రాకుండా చూడాలని దుర్గామాతను కోరు కుంటు న్నానని అన్నారు. సభాధ్యక్షు లు, ప్రధాన కార్యదర్శి పాల్గొ న్నారు.

## మహాత్మా గాంధీ కలలకు అనుగుణంగా దేశంలో సుపరిపాలన




**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 3, (ప్రజా జ్యోతి)**


మహాత్మా గాంధీజీ కలలకు అ నుగుణంగా ప్రధాని మోడీ సు పరిపాలన అందిస్తున్నారని ఆ దిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.గురువారం గాంధీ,జీ లాల్ బహదూర్ శా స్త్రి జయంతిల సందర్భంగా వారి చిత్రపటానికి నివాళుల ర్పించారు. ఆర్యవైశ్య సంఘం సభ్యుల విజ్ఞప్తి మేరకు స్థానిక గాంధీచౌక్ సుందరీకరణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామ ని హామీ ఇచ్చారు. ప్రపంచాని కి మార్గదర్శకులుగా గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జీ నిలిచారని కొనియాడారు.

## నేడే శని త్రయోదశి

**శని త్రయోదశి నాడు ఏమి చేస్తే శనీశ్వర దేవుడు సంతృప్తి చెందుతాడు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 3 ,( ప్రజాజ్యోతి ).





శనిదేవుడు అంటే చాలా మంది బయపడతారు. వాస్తవానికి శని దేవుడు చాలా మంచివాడని స్థానిక జ్యోతీష్యులు ,పురోహితులు ఇందుర్తి ఆచార్య కళ్యాణ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన ప్రజాజ్యోతితో మాట్లాడుతూ అమ్మ నాన్నల ప్రేమను శని దేవుడు చూపిస్తాడనీ ,శని భగవానుడు అంటే నీతి , న్యాయం , ధర్మబద్ధతకు కట్టుబడి ఉంటాడనీ. గోచారరిత్య శనిదేవుని అశుభ దృష్టి ఉన్నవారు భక్తితో కొలిచి ధర్మబద్దంగా జీవించే వారిని ఎలాంటి కీడు చేయకుండా కాపాడుతాడని ఆయన అన్నారు.

శని త్రయోదశి అంటే

శనివారం రోజు త్రయోదశి తిథి ఉన్న రోజును శని త్రయోదశి అంటారు. ఆ రోజు స్వామి వారిని నువ్వులతో , నూనేతో నల్లని వస్త్రంతో అభిషేకం చేస్తే ఎంతో మంచిదని పెద్దలు చెబుతుంటారని ఆచార్య కళ్యాణ్ వివరించారు.

అయితే ఎలాంటి అభిషేకాలు చేయాలి , ఎలా చేయాలి ?

శనీశ్వరుడికి నువ్వుల నూనెతో అభిషేకం చేయాలి.

కుటుంబ , ఉద్యోగ , వ్యాపార , ఆరోగ్య , కోర్టు కేసులు , శత్రువులు , రుణాలు నుంచి విముక్తుల్ని చేయాల్సిందిగా మొక్కుకుని నియమాలు పాటిస్తారనీ. శనీశ్వరుడి ఆలయం నుంచి బయటికు వెళ్ళేప్పుడు అక్కడ ఉన్న బిక్షగాల్లకు , పేదవారికి శక్తి కొలది ఆహర రూపంలో కాని , వస్త్ర , ధన , వస్తు రూపంలో కాని దాన ధర్మాలు విరివిగా విశాల హృదయంతో చేస్తే మంచి ఫలితాలు దక్కుతాయని తెలియచేశారు. పూజకు వాడే నల్లటి వస్త్రం సుమారు రెండు మీటర్ల పోడవు అంటే ఒక లుంగి లాంటిది ఉండాలని , పూజ తరువాత ఆ వస్త్రాన్ని దానం చెస్తే దానం తీసుకున్నవారు ఉపయోగించుకునేలా ఉండాలి అని తెలిపారు . దానాలు అనేవి ఉన్నవారికి చేస్తే ఫలితం రాదని కేవలం నిరుపేదలకు , పశు పక్షాదులకు చేస్తేనే పుణ్యఫలం దక్కుతుందనీ కళ్యాణ్ సూచించారు.

**త్రయోదశి వ్రతం**

శనీశ్వరుడు సూర్యభగవానునికి ఛాయాదేవికి కలిగిన కుమారుడని శాస్త్రాలు చెబుతున్నాయని. కాశ్యప గోత్రం. సోదరుడు యమధర్మరాజు , సోదరి యమున , స్నేహితులు హనుమాన్ , కాలభైరవుడని తెలియచేశారు.

నిజానికి శని భగవానుడిని మనసారా పూజించి ఆరాధించే భక్తులను కష్టాలనుంచి గట్టెక్కించే కరుణామూర్తి శనీశ్వరుడనీ. ఏ త్రయోదశి అయితే శనివారంతో కూడి ఉంటుందో ఆ రోజు శని గ్రహాన్ని శనీశ్వరుడుగా సంబోధించి పరమశివుడు వరం ఇచ్చాడని అంటూ ఈ శని త్రయోదశి అంటే శనికి చాలా ఇష్టమనీ , దోషాలను పోగొట్టి మానవులు కోరుకున్న కోరికలను తీర్చి శుభ ఫలితాలను అందించేవాడు శనీశ్వరుడని ఆచార్య కళ్యాణ్ తెలిపారు.

## అహింసే ఆయుధం...

## అందరికి ఆదర్శం మహాత్ముని జీవితం

**పోలీస్ కమీషనర్అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,**

**కమిషనరేట్ లో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు**

**మంచిర్యాల ,3,అక్టోబర్ (ప్రజాజ్యోతి )**



అహింసే ఆయుధం... అందరికి ఆదర్శం మహాత్ముని జీవితం అని పోలీస్ కమీషనర్అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,అన్నారు .జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా , పోలీస్ అధికారులు గాంధీ చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపి గ మాట్లాడుతూ, జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, ధర్మం, సహనం, అహింసా మార్గాలు ప్రతిఒక్కరూ అనుసరించాలని, గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని, ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు. దేశ పౌరులు,గాంధేయ మార్గంలో నడుచుకోవాలని, గాంధీ చూపిన బాటలో విధులు నిర్వర్తించి ప్రజలకు పోలీసు సేవలను అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, ఐపిఎస్., పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, రాజేంద్ర ప్రసాద్ ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, సిబ్బంది పాల్గొన్నారు.

# దసరా పండుగ నాడు సింగరేణి బొగ్గు పెన్షన్ దారులు పస్తులున్నారు

**కేంద్ర బొగ్గు గనుల మంత్రి జి కిషన్ రెడ్డికి బహిరంగ లేఖ**

మంచిర్యాల ,3,అక్టోబర్ (ప్రజాజ్యోతి )




సింగరేణి బొగ్గు పెన్షన్ దారుల దాదాపు 80 వేల కుటుంబాలు దసరా పండుగ రోజున పస్తులున్నారని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు . ఈ మేరకు సిఎంపిఎఫ్ మరియు వివిధ బ్యాంకు అధికారుల పై చర్యలు తీసుకోవాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి కి శుక్రవారం బహిరంగ లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు .సింగరేణి బొగ్గు పెన్షన్ దారుల 80 వేల కుటుంబాలు తెలంగాణ రాష్ట్రం లో ముఖ్యంగా కోల్ బెల్ట్ ఏరియాలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఘనంగా సంబురంగా మహిళలు జరుపుకునే సద్దుల బతుకమ్మ అలాగే విశ్రాంత బొగ్గు పెన్షన్ దారులు జరుపుకునే దసరా పండుగ రోజులలో సెలవులు లేని 30,సెప్టెంబర్, మరియు 1,అక్టోబర్ రోజులలో బ్యాంకు లకు సెలవులు లేని రోజులలో సింగరేణి విశ్రాంత బొగ్గు పెన్షన్ దారుల 80 వేల మందికి వారి వారి వివిధ బ్యాంకు ఖాతాలలో ప్రతి నెల ఇచ్చే కోల్ మైన్స్ పెన్షన్ జమ చేయక పోవడం మూలాన పండుగలను కుటుంబ సభ్యులతో సంతోషంగా , సంబరంగా జరుపుకోలేక పస్తులు ఉన్నారని అన్నారు . వెంటనే న్యాయ విచారణ జరిపించి అధికారుల పై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి నిర్లక్ష్య వైఖరి అవలంబించ కుండా చేసి ప్రతి నెల 1 న బ్యాంకు ఖాతాలలో పెన్షన్ జమ అయ్యేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు . అదేవిధంగా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా ఇచ్చే ఆసరా పెన్షన్ల మాదిరిగా , బొగ్గు పెన్షన్ దారులకు ఉచితంగా పెన్షన్లు ఇవ్వడం లేదనే విషయాన్ని తమరికి తెలియజేస్తున్నమని , 35 నుంచి 40 సంవత్సరాలు మృత్యు గృహాలాంటి బొగ్గు గనుల్లో ఉద్యోగులు విధులు నిర్వహించే రోజులలో ఉద్యోగికి వచ్చే వేతనం లో నుండి కొంత మొత్తం సిఎంపిఎఫ్ ట్రస్ట్ కు జమ చేసిన దానికే ప్రస్తుతం సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు వడ్డీ తో కలిపి పెన్షన్ చెల్లిస్తున్నారన్నారు . విశ్రాంత పెన్షన్ దారులకు ఉచితంగా పెన్షన్ ఇవ్వడం లేదనే విషయన్ని కూడా తమరికి తెలియజేసుకుంటున్నామని, సింగరేణి వ్యాప్తంగా 350 నుండి 1000 లోపు పెన్షన్ పొందే విశ్రాంత బొగ్గు పెన్షన్ దారులు వేలాది మంది ఉన్నారనే విషయాన్ని ఈ లేఖ ద్వారా తమరికి మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు . చివరిగా గత 26 సంవత్సరాలుగా పెంపుదలకు నోచుకోక అతి తక్కువ పెన్షన్ పొందుతున్న విశ్రాంత బొగ్గు ఉద్యోగుల ఆర్థిక పరిస్థితులను పెద్ద మనసుతో ఆకలింపు చేసుకొని కోల్ మైన్స్ పెన్షన్ పెంపుదలకు బొగ్గు గనుల శాఖ మంత్రి వర్యులుగా తెలంగాణా ముద్దు బిడ్డ గా కృషి చేయగలరని కోరుతున్నామన్నారు . అదే విధంగా అధికారులకు మాదిరిగానే సి పిఆర్ఎస్ఎస్ పథకం ద్వారా 25 లక్షల వరకు బొగ్గు పెన్షన్ దారులకు కూడా వైద్య సౌకర్యాలు అందించాలని , అధికారులకు మాదిరిగానే 2017 జనవరి నుండి పెరిగిన గ్రాడ్యూటీ బొగ్గు పెన్షన్ దారులకు అమలు చేయాలని కేంద్ర మంత్రిని లేఖలో కోరారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, నాయకులు రామస్వామి , ఏ రాజేశం , లక్ష్మణ్ , చంద్రయ్య , రెడ్డన్న , యాదవ్ , లక్ష్మీనారాయణ , గ్యాని తదితరులు పాల్గొన్నారు .

## మంచిర్యాల సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ లో దసరా పండుగ వేడుకలు





**మంచిర్యాల ,3,అక్టోబర్ (ప్రజాజ్యోతి )**

మంచిర్యాల కాలేజి రోడ్డు లోగల సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ విజయదశమి(దసరా) పండుగను ఘనంగా నిర్వహించారు . గురువారం సాయంత్రం నుంచి 6.30 నుంచి రాత్రి 10 గంటల వరకు వరకు ఈ సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జమ్మి చెట్టుకు భక్తీ శ్రద్దలతో ప్రత్యేక పూజలను చేసి శమీపూజ ఉత్సవాన్ని నిర్వహించారు . పురోహితులు సతీష్ శమీపూజ ను డే కేర్ సెంటర్ కమిటి సభ్యులతో చేయించారు . జమ్మి చేట్టు చుట్టూ ప్రదక్షిణలు చేశారు. .అనంతరం ప్రతి ఒక్కరు జమ్మి ఆకును తీసుకుని ఒకరి చేతిలో మరొకరు పెట్టి అలాయ్ బలాయ్ గా ఆలింగనం చేసుకును దసరా పండుగ శుభా కాంక్షలు చెప్పుకున్నారు . ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ కుటుంభ సబ్యులతో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ కార్య వర్గం ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, ఈ.మహేందర్ రాజు , గౌరవ సలహాదారు రాళ్లబండి రాజన్న, పోచయ్య .రాజిరెడ్డి ,హనుమంత రావు, కే.ఎం.ఎస్ రెడ్డి,పాపారావు ,దేవిదాసు.బి కృష్ణ , రాజి రెడ్డి, ప్రభాకర్, సింగ రాజయ్య, మల్లేశం, నరేంద్ర రెడ్డి , చుట్టు పక్కల ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు .

## మళ్ళీ రా బతుకమ్మ మా ఇంటికి

### విర్దండి లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**కౌటాల 02 అక్టోబర్ (ప్రజా జ్యోతి)**

కౌటాల మండలంలోని విర్దండి గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంగు రంగుల పూలతో బతుకమ్మను అలంకరించారు. ఒకే చోట చేర్చి డిజె చప్పుల నడుమ నృత్యాలు చేశారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేల బతుకమ్మ పండగ స్త్రీలకు ప్రత్యేక మైన పండగ అని రాజ్ గోండ్ సేవా సమితి మండల అధ్యక్షులు పెందోర్ రాజు అన్నారు. ఈ కార్యక్రమాన్ని యువత సహకరించడం చాల సంతోషం అని తెలిపి గ్రామస్తులందరికి మరియు మండల వాసులకు విజయ దశమి సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు.

# ఇట్యాల గ్రామాన్ని కలిసికట్టుగా అభివృద్ధి చేసుకుందాం

మీ సహకారంతో నాలు గు సార్లు సర్పంచ్ గా, మూడుసార్లు ఎంపీటీసీ గా ఎన్నో సమస్యలను పరిష్కరించా

మీ కోరిక మేరకు సర్పం చ్ ఎన్నికల భారీలో అత్యధిక మెజార్టీతో సర్పంచ్ గా గెలిపించు కోవాలి

స్థానిక మాజీ ఎంపిటిసి గజ్జలజయలక్ష్మి,సురేష్

**సిర్పూర్(టి):అక్టోబర్ 3, ప్రజా జ్యోతి:**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని దహెగం మండలం ఇట్యాల గ్రామం లో ఎమ్మెల్సీ దండే విట్టల్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక మాజీ ఎంపిటిసి గజ్జల జయలక్ష్మి సురేష్ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలో భాగంగా గ్రామస్తుల,కాం గ్రెస్ పార్టీ కార్యకర్తల సమా వేశాన్నిఏర్పాటు చేసి స్థాని క మాజీ ఎంపిటిసి గజ్జల జయలక్ష్మి,సురేష్ గ్రామస్తు లను ఉద్దేశించి మాట్లాడు తూ! ఇప్పటి వరకు నన్ను మూడుసార్లు ఎంపీటీసీగా నాలుగు సార్లు సర్పంచ్ గా గెలిపించారని ఇట్యాల గ్రామస్తులను కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు ఎన్నో సమస్యలను పరిష్క రించాలనని,ప్రస్తుతమున్న సమస్యలని పరిష్కరించే దిశగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రస్తు తం మీ అభిప్రాయం (కోరిక) మేరకు సర్పంచ్ ఎన్నికల బారిలో ఉండి ప్రతి సమస్యను పరిష్క రించే దిశగా కృషి చేస్తానని అదేవిధంగా ఇట్యాల గ్రామ అభివృద్ధికి మీతోపాటు కృ షి చేస్తానని హామీఇచ్చారు మీరందరూ కలిసికట్టుగా ఏకపక్షంతోనన్ను సర్పంచి గా అత్యధిక మెజారిటీ తో గెలిపించుకోవాలని మాజీ ఎంపిటిసి గజ్జల జయలక్ష్మి సురేష్ కోరారు. ఈ కార్యక్ర మంలో గ్రామస్తులు కార్య కర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి పెద్దపీట .

## గోలేటి ఏరియా జనరల్ మేనేజర్ విజయ్ భాస్కర్ రెడ్డి....

**తాండూర్ అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి)**

సింగరేణి కార్మికుల సంక్షేమం కొరకు యాజమాన్యం పెద్దపీట వేస్తుందని గోలేటి ఏరియా జనరల్ మేనేజర్ విజయభాస్కర్ రెడ్డి అన్నారు గురువారం రోజున తాండూర్ మండలం సింగరేణి ప్రాంతమైన మాదారంటౌన్ షిప్ లోని మినీ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దసరా ఉత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు .వేద పండితులు అవధూత శర్మ ఆధ్వర్యంలో జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించగా జిఎం దంపతులు ఈ పూజ లో పాల్గొన్నారు .సంవత్సరానికి ఒకసారి వచ్చే ఈ దసరా ఉత్సవాలను టౌన్షిప్ లోని ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషకరమన్నారు సింగరేణి యాజమాన్యం కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని మునుముందు కూడా మరిన్ని పథకాలతో అభివృద్ధివైపు ఆలోచించడం జరుగుతుందన్నారు .మాదారం టౌన్షిప్ ఎన్నో సంవత్సరాల చరిత్ర ఉందని బొగ్గు గనుల నేపథ్యంలో ఈ టౌన్షిప్ ఒకప్పుడు కలకలలాడుతూ ఉండేదని ఏరియాలో మళ్లీ ఓపెన్ కాస్ట్ లో ప్రారంభమైతే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు .టౌన్షిప్ లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయడం జరుగుతుందన్నారు. దసరా ఉత్సవాలను ఈ ప్రాంగణంలో ఇంత ఆర్భాటంగా ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని ఇంత మంచి కార్యక్రమానికి మమ్మల్ని ఆహ్వానించడం ఎంతో అభినందనీయం అన్నారు. దసరా ఉత్సవాల సందర్భంగా జిఎం దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొనడంతోపాటు అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ శుభకాంక్షలు తెలియజేస్తూ కార్మిక కుటుంబాలు ఎంతో ఉత్సాహాన్ని నింపారు. మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షులు పేరం శ్రీనివాస్ తో పాటు అడ హాక్ కమిటీ సభ్యులు ఓదేలు రఘునాథ్ రెడ్డి సంపత్ రెడ్డి దామోదర్ రెడ్డి మల్లేష్ లు జిఎంకు స్వాగతం పలికారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మాదారం ఎస్సై సౌజన్య బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మండలవాసులకు సన్మానం





**జన్నారం,అక్టోబర్3(ప్రజాజ్యోతి)** జన్నారం మండల కేంద్రంలోని గాంధీనగర్ కు చెందిన నగురు అనీల్ కుమార్ గ్రూప్ 1 లో డిఎస్పీ ఉద్యోగం సాదించినందున,ఆయనను సిపిఎస్ ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాముఖ కమలాకర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎల్. సుధాకర్ , ఎన్ మధుసూదన్ ,అసిస్టెంట్ ఇంజనీర్ నగురు అజయ్ కుమార్, ఉపాధ్యాయులు నగురు సత్యనారాయణ, ఎంబడి సత్తన్న,సాదుల నర్సయ్య,పి.సి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఎంబిబిఎస్ సీట్ సాదించిన విద్యార్థినికి సన్మానం**

ఇటీవల నీటి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి ఎంబిబిఎస్ సీటు సాధించిన మండలంలోని కబాల్ గ్రామానికి చెందిన తుడుం సంజీవని నీ నేతకాని విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయి ప్రసాద్ నేత సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ కుటుంబానికి చెందిన విద్యార్థిని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుకొని ఎంబిబిఎస్ సీట్ సాధించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరమ్ మాజీ అధ్యక్షుడు జాడి గంగాధర్ రామటెంకి శంకర్, సాయికుమార్, వెంకటేష్, తుడుం శేఖర్, రాము తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ సూర్యానగర్ దుర్గమండలి శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు

**మంచిర్యాల ,3,అక్టోబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల సూర్యనగర్ లో శ్రీ సూర్యానగర్ దుర్గమండలి ఆధ్వర్యంలో 11 రోజుల పాటు నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరిగాయి .గత నెల 22 నుంచి ఈ నెల 2 వరకు నిర్వహించిన శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో దుర్గాదేవిని 11 రోజులపాటు జరిగిన ఈ నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని ప్రతిరోజు అమ్మవారిని ఒక రూపంలో అనగా శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి, శ్రీ గాయత్రీ దేవి, శ్రీ అన్నపూర్ణాదేవి, శ్రీ కాత్యాయని దేవి, శ్రీ మహాలక్ష్మి దేవి, శ్రీ లలితా పరమేశ్వరి దేవి, శ్రీ మహా చండీ దేవి, శ్రీ సరస్వతి దేవి ,శ్రీ దుర్గాదేవి ,శ్రీ మహిషాసుర మర్దినే దేవి, శ్రీ రాజరాజేశ్వరి దేవి లుగా అలంకరించి ఆ రోజుకు సంబందించిన నైవేద్యాలను అమ్మవారికి ప్రతి రోజు సమర్పించి భక్తితో పూజలు చేశారు .శ్రీ సూర్యానగర్ దుర్గామాత మండలి భక్తులైన దాతలు 3116 నుంచి 7016 వరకు విలువగల కొందరు అమ్మవారకి అలంకరించిన చీరలను ప్రదానం చేశారు. మొదటి రోజు చీర విగ్రహాదాత రవీందర్ రెడ్డి .రెండవ రోజు దిలీప్. మూడవ చీర స్వర్ణ , నాలుగవ రోజు బోనాల శ్రీనివాస్ , అయిదవ రోజు స్వరూప రెడ్డి , ఆరవ రోజు విజయలక్ష్మి ,ఏడవ రోజు శ్రీనివాసరెడ్డి, ఎనిదవ రోజు అనిల్ ,తొమ్మిదవ రోజు సందీప్, పదవ రోజు మట్టాల రమేష్, పదకొండవ రోజు కటుకం మల్లన్న లు సమర్పించారు . దుర్గామాత మండలి కమిటీ ఆధ్వర్యంలో దసరా రోజు కలశం , అమ్మవారు ధరించిన నగలు



, అమ్మవారు ధరించిన చీరలు , తొమ్మిది అవతారములలో వున్నా అమ్మవారి విగ్రహం, కళశ%శీ% లాతో పియా వేలం పాట ను నిర్వహించారు . కలశం ను కలశం కొప్పుల లచ్చన్న 30016 దక్కి%శీ%చుకున్నారు. హుండీని వెంకటరెడ్డి 8500 లకు దక్కిచుకున్నారు. అలాగే లక్కీ డ్రా లో హొండా స్కూటీని మియాపురం రుషాంక్ , మొబైల్ ను కొత్తపల్లి మహేష్ లు విజేతలు అయ్యారు . సాయంత్రం కన్నుల పండుగా అమ్మవారి శోభయాత్ర ను నిర్వహించి శమీ పూజ చేసి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# దసరా నవరాత్రి (విజయదశమి) పండగ ఉత్సవాల

## రావణ దహనానికి వచ్చే భక్తుల కోసం మంచినీరు,తాజా పండ్లు పంపిణీ

హెచ్.పీ గ్యాస్ డీలర్ మొహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్

**సిర్పూర్(టి) అక్టోబర్ 3, ప్రజా జ్యోతి:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలో హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీలో మంచినీరు, పండ్లు పంపిణీ చేసిన గ్యాస్ డీలర్ మొహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్ దసరా నవరాత్రి (విజయదశమి) పండుగ ఉత్సవాలను పురస్కరించుకొని ప్రజలకు దశలు శుభాకాంక్షలు తెలుపుతూ!దసరా పండుగ చెడుపై మంచి విజయాన్ని సూచిస్తుంది. అన్నారు. నవరాత్రులలో భాగంగా తొమ్మిది రోజులు విజయదశమి పండుగలో శక్తి ఆరాధన,రావణ దహనం,మరియు నవరాత్రి ఉత్సవాలు ముగిసిన తర్వాత పదవ రోజును విజయదశమి ప్రత్యేక పూజలు చేస్తూ రథోత్సవం పాల్గొని రావణ దహనానికి వచ్చే భక్తుల కోసం హెచ్.పీ గ్యాస్ డీలర్ మొహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్ ఆధ్వర్యం లో మంచినీరు,పండ్లు పంపిణీ చేశారు.మానవత కల్పదంతో వీరు చేసిన సామాజిక సేవను కొనియా డుతూ ప్రశంసించారు. ఇలాంటి సేవలు మరింత మందిని ప్రేరేపించే విధంగా ఉంటాయని పలువురు అభినందించారు.




సామాజి క బాధ్యతలు గుర్తించి పం డుగసంగత్యంలో భాగస్వామ్యమై ఆదర్శంగా నిలిచిన గ్యాస్ డీలర్ మొహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్ ఆదర్శ మని పలువురు హర్షం వ్యక్తం చేస్తూ భావించారు.

## ఘనంగా అశోక విజయదశమి

**వాంకిడి అక్టోబర్ 03( ప్రజా జ్యోతి )** వాంకిడి మండలంలోని గ్రామ గ్రామాలలో అశోక విజయదశమి,69వ దమ్మ చక్ర పరివర్తన్ దివస్ ని ఘనంగా జరుపుకున్నారు.గురువారం గౌతమ బుద్ధుడు, బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు,చిత్రపటాలకు ప్రత్యేక బుద్ద పూజా చేసి ఘన నివాళులు అర్పించారు.1956 సంవత్సర%శీ% లో దసరా పండుగ రోజు భారత దేశంలో ని దాదాపు 6 లక్షల మందితో బౌద్ధ దమ్మ దీక్ష తీసుకున్న రోజుగా దసరా రోజుని ఇక్కడి బౌద్ధులు అశోక్ విజయ దశమి,దమ్మ చక్ర పరివర్తన్ దివస్ గా జరుపుకుంటారని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, బౌద్ధ గురు బంతే భరద్వాజ్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. మండలంలోని ఇంద్ర నగర్, భీమ్ నగర్, లక్ష్మీ నగర్, అంబేద్కర్ నగర్,కమన, కిరిడి , సరాండి, ఇందాని, తేజాపూర్ బెండార, బంబారా, ఏనగొంది, ఏనోలి, కనార్ గాం ,డొడ్డీగూడ, వెల్గి లలో



అశోక్ విజయ దశమి 69వ దమ్మ చక్ర పరివర్తన్ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, భారతీయ బౌద్ధ మహా సభ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి,గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే,ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, కార్యదర్శి రోషన్ ఉప్రే, సమాజ అధ్యక్షులు శ్యామరావు లహుజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే కోశాధికారి నాగ సేన్ ఉప్రే, ప్రతాప్,సిద్దార్థ యువజన సంఘం, రమబాయి మహిళా మండలి నాయకులు , మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో

# సాలె గూడ గ్రామ పటేల్ మృతి

**కాసిపేట అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి)**



కాసిపేట మండలం గట్రావ్ పల్లి గ్రామపంచాయతీ పరిధి సాలెగూడా గ్రామ పటేల్ సిడం జైతు (60) అనారోగ్యంతో మృతి చెందారు శుక్రవారం అవస్థ కు గురైన జైతు పటేల్ ను మంచిర్యాల ఆసుపత్రికి తీసుకు వెళుతుండగా మార్గ మధ్యలో చనిపోయారు అని కుటుంబీకులు తెలిపారు జైతు పటేల్ అనేకరకాల వ్యాధులకు ఆయుర్వేద మందులు అందించేవారు అనేక ప్రాంతాల నుంచి వచ్చి జైతు పటేల్ ఇచ్చిన మందులతో తమ అనారోగ్య సమస్యలను దూరం చేసుకున్నారు పరిసర గ్రామాల ప్రజలు జైతు పటేల్ మరణ వార్తను జీవించలేకపోతున్నామని స్థానికంగా అందుబాటులో ఉండి పిలిస్తే ఇంటికి వచ్చి వ్యాధులకు మందులు అందించి నయం చేసే వారని జైతు పటేల్ నీ తలుచుకొని వారే లేరు ఇటు గోండీ దండారి (దివాడి పాటలు) మూగపోయాయి గిరిజనులు అంటేనే దండారి జైతు పటేల్ దండారి కి పాటలు పాడేవారని గ్రామ యువత కు ఆదివాసి గిరిజన సాంప్రదాయా కట్టుబాట్లను వివరిస్తూ ముందుండి నడిపించే వారని గ్రామ యువత భావోద్వేగానికి గురి అయ్యారు జైతు పటేల్ అంత్యక్రియలు సాలెగూడ లోని స్వగృహం లో శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు

# నూతన పనులను ప్రారంభించిన

# జనరల్ మేనేజర్ రాధాకృష్ణ

**కాసిపేట అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి)**



కాసిపేట 1 ఇంక్లైన్ లో నూతనంగా 3%యా - 13 4యా% -13 (రెండు డీస్ట్రిక్ )లకు అండర్ గ్రౌండ్ లో పనులకు అనుమతులు రావడంతో పనులను శుక్రవారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధకృష్ణ ప్రారంభించారు. కాసిపేట 1 ఇంక్లైన్ లో అధిక ఉత్పత్తి తీసుకురావడానికి పనులను పరిశీలించారు.సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను తీసుకురావడానికి అందరూ కృషి చేయాలని, ఉత్పత్తి, ఉత్పాదకతలను, రక్షణ తో కూడిన ఉత్పత్తి తీసి సంస్థ కు మంచి పేరు తీసుకురావడంలో అందరూ భాగస్వామ్యం అవ్వాలని కోరారు.కాసిపేట గని ఎన్నో రికార్డుల ను సృష్టించింది అని మళ్ళీ పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి ఉద్యోగులు ఆలోచించి,ఓపికతో అనుభవం ఉన్న వారి సలహాలతో పని చేయాలని,మందమర్రి ఏరియాలో కాసిపేట 1 గని మంచి ఉత్పత్తిని తీసుకురావాలని . క్రమశిక్షణ కు కాసిపేట ఉద్యోగులు ప్రతీకగా నిలిచారని సరైన పని ముట్లను ఉపయోగించి నైపుణ్యత తో పని చేయాలని అన్నారు. ఉద్యోగుల లో గైహాజరు శాతం ఎక్కువగా ఉన్నదని సక్రమంగా విధులు నిర్వహించి కుటుంబానికి అండగా నిలవాలని విధులకు రాకపోవడం వల్ల ఆర్థికంగా వెనుకబడిన పోతామని దీనివల్ల ఉత్పత్తి పైన ప్రభావం పడుతుందని అన్నారు జనరల్ మేనేజర్ వెంట మందమర్రి గ్రూపు ఏజెంట్ డి.రాంబాబు, మేనేజర్ డి.సతీష్ సేఫ్టీ అధికారి నిఖిల్ అయ్యర్,డిప్యూటీ మేనేజర్ వెంకటేష్,సర్వేయర్ ప్రభాకర్,ఇంజనీర్ రామకృష్ణ ఉన్నారు.

# కెవిపిఎస్ 28 సంవత్సరాల ఆవిర్భవ దినోత్సవ జెండా ఆవిష్కరణ

**వాంకిడి, అక్టోబర్3( ప్రజా జ్యోతి )**

78 సంవత్సరాల స్వతంత్ర చరిత్రలో ఇంకా దళిత గిరిజనులపై వివక్షత కొనసాగుతూనే ఉందిలిజెండా ఆవిష్కరణలో కేవీపీస్ జిల్లా కార్యదర్శి దుర్గం.దినకర్ ఈరోజు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 28వ ఆవిర్భవ దినోత్సవ జండా కార్యక్రమం జిల్లా కార్యాలయం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి కేవీపీస్ జిల్లా కార్యదర్శి దుర్గం. దినకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని హాజరై మాట్లాడుతూలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయ సాధనలో కుల నిర్మూలన ఆత్మగౌరవం సమానత్వం అనే నినాదంతో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా అనేక ఆందోళన పోరాటాలను నిర్వహిస్తుందని ఆయన అన్నారు అంతేకాకుండా 1998 అక్టోబర్ రెండో తేదీ గాంధీ జయంతి సందర్భంగా ఏర్పడిన ఈ సంఘం 2500 మంది కార్యకర్తలతో సామాజిక చైతన్య సైకిల్ యాత్రలు సర్వేలు నిర్వహించింది ఈ యొక్క సర్వేలలో సుమారుగా 129 రకాల వివక్షత రూపాలను వెలికి తీసి అప్పుడు ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి పున్నయ్య కమిషన్ ద్వారా ఒక నివేదికని సమర్పించడం జరిగింది. ఆవేదికలో హోటల్లో రెండు గ్లాసుల పద్ధతి, రచ్చబండ ,దగ్గరకి దళితులని రానివ్వకుండా అలాగే అంటరాని, వాడివని ఊరు చివర కుల బహిష్కరణలు, గ్రామ బహిష్కరణలు, దేవాలయ ప్రవేశాలు, మంచినీళ్ళ బావిలో నీళ్లు ,ఇవ్వకపోవడం లాంటి అనేక సమస్యలని పున్నయ్యకమిషన్లో పేర్కొని వాటిపై సరియైన చట్టం తీసుకొని ఎక్కడ ఎలాంటి సమస్య జరిగిన చట్టపరమైన చర్యలు తీసుకొనబడును అని కమిషన్ లో పేర్కొనడం జరిగింది. వాటితో పాటు ఇప్పటికీ అనేక రకాల కుల వివేక్షత




రూపాలు కొనసాగుతూనే ఉన్నాయి 78 సంవత్సరాల భారత రాజ్యాంగ పీఠికలో ఉన్న ప్రాథమికమైన హక్కులను కూడా కాలరాస్తున్నారు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ ఇవ్వకపోవడం రిజర్వేషన్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించలేకపోవడం ఎక్కువ గా బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో దళితులపై అత్యాచారాలు, దాడులు, కుల బహిష్కరణలు, గ్రామ బహిష్కరణలు, మతోన్మాద మూకల దాడులు, అనునిత్యం గంటకు 15 మంది పైన దాడులు జరుగుతూనే ఉన్నాయి అనిఈ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అక్టోబర్ 2 నుండి 8 వరకు ఆవిర్భావ దినోత్సవం జరపాలని అలాగే సామాజిక ప్రస్థాన వేడుకలు జరపాలని భవిష్యత్తులో దళితులపై జరుగుతున్న వివక్షత రూపాల పై ఆందోళన పోరాటాలను ఉధృతం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ యొక్క జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కేవీపీస్ జిల్లా నాయకులు దుర్గం.పవన్.వడ్లూరి.మల్లేష్. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గేడం. టికానంద్ గుడిసెల కార్తీక్ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణమ చారి నాయకులు శివరాం తదితరులు పాల్గొన్నారు

# దసరా"నవరాత్రి విజయదశమి పండుగ ఉత్సవాలు

**సిర్పూర్(టి) వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక్య పూజలు రథోత్సవ ర్యాలీలో**

**ఒగ్గుకళాకారుల నృత్యాల ప్రదర్శనను ఉత్సాహంతో పాల్గొన్న భక్తులు**

**అనంతరం రావణ దహనాన్ని ఆసక్తిగా తిలకించిన ప్రజలు**

**సిర్పూర్(టి)అక్టోబర్ 3, ప్రజా జ్యోతి:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలో వెంకటేశ్వర ఆల యంలో దసరా పండగను ప్రత్యేక పూజలు పాల్గొన్న భక్తులు,ప్రజలు దసరా నవ రాత్రి ఉత్సవాలో భాగంగా రథోత్సవ ర్యాలీలో ఒగ్గు కలకారుల ప్రదర్శన,ఆస క్తిగా తిలకిస్తూ,రథ మహో త్సవంలో పాల్గొన్న ప్రజలు అనంతరం కార్యక్రమాన్ని ఉత్సాహంతో ఆసక్తిగా తిలకించారు.విజయ దశమి సందర్భంగా (దసరా)పండుగ వేడుకల ను ఘనంగా నిర్వహించు కున్న ప్రజలు దసరా పండు గ చెడుపై మంచి విజయా న్ని సూచిస్తుందని.అందుకే విజయదశమి అని కూడా అంటారని వృద్ధులు తెలి పారు.విజయదశమి పండ గ నవరాత్రులలో భాగంగా ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి విజయ దశమి వర కు తొమ్మిది రోజులు జరు పు కుంటామని అన్నారు. ఈ పండుగలో శక్తి ఆరాధ న,రావణ దహనం,మరి యు నవరాత్రి ఉత్సవాలు ముఖ్యమైనవి.దసరా ప్రా ముఖ్యత మరియు విశేషా లు,చెడుపై మంచివిజయం సాధిస్తాయని అన్నారు. ప్రధానంగా రావణుడుపై శ్రీరాముడి విజయాన్ని, అలాగే మహిషా సురుడుపై దుర్గాదేవి విజయాన్ని తెలు పుతుంది.ఇది చెడుపై మం చి సాధించే అంతిమ విజ యాన్ని గుర్తుచేస్తుందని అన్నారు.నవరాత్రి ఉత్స వాలు అశ్వయుజ మాసం లో తొమ్మిది రోజుల పాటు దేవి నవరాత్రులు నిర్వహి స్తారని ఈతొమ్మిదిరోజులు దుర్గాదేవి వివిధ రూపాల లో దర్శనమిస్తుందని అన్నారు.శక్తి ఆరాధన దసరా అనేది ముఖ్యంగా అమ్మవారిని పూజించి శక్తిని ఆరాధించే పండుగ. విజయదశమి నవరాత్రు లు ముగిసిన తర్వాత పదవ రోజును విజయ దశమి అంటారని గ్రామ స్తులు తెలిపారు.ఆ రోజున రాముడు రావణుడిని సం హరించినట్టుగా,రాక్షసుల దిష్టిబొమ్మలు దహనం చేసి, దుర్మార్గాన్ని నాశనం చేస్తారు.ఆధ్యాత్మిక ప్రాము ఖ్యత దసరా ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించే పండగ దేవీ నవరాత్రులు అమ్మవా రిని పూజించడం వల్ల పది జన్మల పాపాలు తొలగిపో తాయని అపారంగా నమ్ముతామని అన్నారు.

అదేవిధంగాజమ్మిచెట్టును దసరా రోజున పూజించ డం ద్వారా విజయం సిద్ధిస్తుందని విశ్వసిస్తారు, ఎందుకంటే పాండవులు తమ ఆయుధాలను ఈ చెట్టులో దాచి విజయ దశమి రోజున తిరిగి తీసుకున్నారు.అదేవిధం గా,పాలపిట్టను దసరా నాడు చూడటం శుభప్రదం గా భావిస్తారు, ఎందుకంటే శ్రీరాముడు రావణునిపై యుద్ధానికి వెళ్లినప్పుడు పాలపిట్ట కనిపించింది,ఇది విజయానికి సూచిక.ఈ రెం డు సంప్రదాయాలువిజయ దశమి పండుగకు సంబం ధించినవి.కాబట్టి జమ్మి చెట్టు ప్రత్యేకత మహాభార తంలో ప్రస్తావన మహా భారతంలోని పాండవులు అజ్ఞాతవాసానికి వెళ్లే ముం దు తమ ఆయుధాలను జమ్మిచెట్టులో దాచి ఉంచా రని ప్రజలు తెలిపారు. విజయం యొక్క చిహ్నం: అజ్ఞాతవాసం ముగిసిన











తర్వాత,పాండవులుజమ్మి చెట్టు నుండి ఆయుధాల ను తీసుకుని,శత్రువులను జయించి విజయం సాధిం చారని అన్నారు.విజయ దశమి ప్రాముఖ్యత: ఈ సంఘటన కారణంగా, దసరా రోజున జమ్మి చెట్టును పూజించడం విజయదశమి సందర్భంగా ఒక ఆచారంగా మారిందని ప్రజలు తెలిపారు.